పెద్దవంగర: సీత్లా పండుగ వేడుకల్లో రామోజీతండా గిరిజనులు

మహబూబాబాద్ రూరల్: పూజలు చేస్తున్న బంజారలు

మహబూబాబాద్ రూరల్: పెద్ద రామోజీ తండాలో

సీత్లా మాతకు ఘనంగా పూజలు

- జిల్లా వ్యాప్తంగా సీత్లా పండుగ
- మొక్కులు చెల్లించిన బంజారాలు

వీరారంతండాలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/పెద్దవంగర/చిన్నగూడూరు/దంతాలపల్లి /డోర్నకల్, జూలై 9 : జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల బంజారాలు మంగళవారం సీత్లా భవానీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహబూబాబాద్ మండలం శనిగపురం శివారు వీరారంతండాలో ఎమ్మెల్యే మురళీనాయక్ సీత్లా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. బంజార కుల పెద్దలతో కలిసి పూజలు చేశారు. సీత్లామాతకు నైవేద్యం సమర్పించారు. గుండ్లబోడు తండాలో సేవాలాల్ సేన నాయకుడు వెంకన్ననాయక్ ఆధ్వర్యంలో సీత్లా మాతకు పూజలు చేశారు. ఈ పండుగను బంజారాలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రకృతి పండుగను జిల్లాలో అన్నిచోట్ల ఒకే రోజు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మోతీలాల్, బన్సీలాల్, లింగన్న, భద్రు, మంగీలాల్, రమేశ్ పాల్గొన్నారు. దామ్యతండా గ్రామ పంచాయతీ పరిధి పెద్ద రామోజీ తండాలో సీత్లా మాతకు పూజలు చేశారు. తండా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నవీన్ నాయక్, తండా పెద్దలు పాల్గొన్నారు. పెద్దవంగర మండలంలోని తండాల శివారులో గిరిజనుల ఆరాధ్య ఏడుగురు దేవతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్ల నడుమ యువతులు, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ దేవతల వద్ద నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పిల్లా, పాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. మాజీ సర్పంచ్ రాజేందర్ నాయక్, బుజ్జమ్మ, వెంకన్న, హుస్సేన్, రవి, వస్రాం, బాలాజీ పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం మేఘ్యాతండా, తుమ్మలచెరువు తండాల్లో గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో సీత్లా పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. శంకర్‌నాయక్, సరియానాయక్, హుస్సేన్, బాదావత్ సురేష్, రాము, చిరంజీవి, వెంకన్న, హేమ, రవి ఉన్నారు. దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం శివారు వాల్యతండా, వేమలపల్లి శివారు పంతులుతండా, రేఖ్యాతండా, దుబ్బతండలో గిరిజనులు సీత్లా పండగను జరుపుకున్నారు. సీత్లా భవానీకి పూజలు చేశారు. గార్ల మండలంలోని పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం, అంజనాపురం, సీతంపేట, మర్రిగూడెం, బుద్దారం గ్రామాల్లో సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. పశువులు, తాము సుఖ సంతోషాలతో ఉండాలని సీత్లామాతకు ప్రత్యేక పూజలు చేశారు. డోర్నకల్ మండలంలోని చాప్లతండా, రాముతండా, గుర్రాలకుంటతండా, తెల్లబండ తండా, కస్నాతండా, కొత్త దుబ్బతండా, పాత దుబ్బతండా, మల్లాయకుంటతండా, హ్యూతండా, అందనాలపాడు, మోదుగుగడ్డ తండా, లచ్యా తండాల్లో లంబాడీల ఆరాధ్య దైవం సీత్లా పండుగ ఘనంగా నిర్వహించారు. సీత్లా భవానీకి లంబాడీలు ప్రత్యేక పూజలు చేశారు. గూడూరు మండలంలో గిరిజనులు పాడి పశువులు, ప్రజలందరి ఆరోగ్యం బాగుండాలని సీత్లా భవానీ అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాంకుడోత్ గోపీనాథ్, మోతీలాల్, ఆలియా, రాముడు, సర్దార్, జైలుబాబు, రాములు, శ్రీను, వెంకటేశ్, మంగీలాల్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: పంతులు తండాలో వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

గార్ల: సీత్లామాతకు పూజలు చేస్తున్న బంజారాలు

డోర్నకల్: అందనాలపాడులో పూజలు చేస్తున్న అంగోత్ మోహన్

గూడూరు : ఏపూర్‌లో మొక్కులు చెల్లిస్తున్న గిరిజనులు

విద్యకు ప్రభుత్వ ప్రాధాన్యం

- ఎమ్మెల్యే మురళీనాయక్
- కేసముద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పరిశీలన

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, జూలై 9: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించారు. అనంతరం మంజూరైన డిగ్రీ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల విద్యాభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు చేపడుతోందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇందులో ఐదో తరగతి నుంచి పీజీ వరకు చదువుతోపాటు వసతి కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా కార్యాచరణ అమలు చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, చిలువేరు సమ్మయ్య గౌడ్, గుగులోత్ దస్రూనాయక్, రావుల మురళి, కదిర సురేందర్, భట్టు శ్రీను, బండారు దయాకర్, చిదురాల వసంతరావు, ఓలం రమేశ్, నవాజ్, పోలెపల్లి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ దామోదర్ ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమాండ్లపల్లి శివారు అర్బన్ పార్క్‌లో ఫారెస్ట్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. వాతావరణంలో కాలుష్యం పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ తమ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి బత్తుల విశాల్, వివిధ మండలాల ఎఫ్ఆర్వోలు, డీఆర్వో, బీట్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కల ఉదయ్‌చందర్, లింగస్వామి, రవీంద్రచారి, కార్తీక్ పాల్గొన్నారు. కాగా, పట్టణంలోని ఎంపీ యూపీఎస్‌లో అవని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే నోట్‌బుక్స్ అందజేశారు.

మా భూమి మాకు ఇప్పించండి

ఎమ్మెల్యేకు ఇద్దరు బాలికల వేడుకోలు

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న బాలికలు ఐశ్వర్య, సంగీత

కేసముద్రం: ఎమ్మెల్యే మురళీనాయక్ మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన మర్రితండా శివారు చెరువుముందు తండాకు చెందిన పదేళ్లు కూడా నిండని అక్కాచెల్లెళ్లు ఐశ్వర్య, సంగీత కలిశారు. తమ 12గుంటల భూమిని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న వారి నుంచి రక్షించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. తండాకు చెందిన వాంకుడోత్ బావ్‌సింగ్ కుమారుడు రవి, ఉమ దంపతులకు కూతుళ్లు ఐశ్వర్య, సంగీత ఉన్నారు. కొన్నేళ్ల క్రితం ఉపాధి కోసం కుటుంబంతో సహా హైదరాబాద్‌కు వెళ్లారు. రవి మద్యానికి బానిసకాగా ఉమ భర్త, పిల్లలను వదిలి వెళ్లిపోయింది. ఆ తర్వాత రవి అనారోగ్యంతో ఎనిమిదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. తండ్రి నుంచి అతడికి సర్వే నంబర్ 131లో 12 గుంటల భూమి వచ్చింది. తండ్రి మృతిచెందడం, తల్లి లేకపోవడంతో చిన్నారులను తాత వరుసయ్యే సమీప బంధువు కిషన్ తీసుకెళ్లిపోషిస్తున్నాడు. వారసత్వంగా తాత నుంచి తండ్రికి వచ్చిన భూమిని తాత బావ్‌సింగ్ తోబుట్టువులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ ఇద్దరు బాలికలతో కలిసి కేసముద్రంలో ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే 12గుంటలను ఇద్దరు చిన్నారుల పేర చేసి, ఆ భూమిని అమ్ముకునేందుకు వీలు లేకుండా చూడాలని తహసీల్దార్ దామోదర్‌ను ఆదేశించారు.

స్వల్పకాలిక రకాలను సాగు చేసుకోవాలి

రైతులకు శాస్త్రవేత్తల సూచన

దంతాలపల్లి రైతు వేదికలో పాల్గొన్న రైతులు

డోర్నకల్/చిన్నగూడూరు/ తొర్రూరు /దంతాలపల్లి/దంతాలపల్లి, జూలై 9: రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డోర్నకల్ మండలం చిలుకోడు రైతువేదికలో వానకాలంలో సాగు చేసే పంటలపై వరి, పత్తి, మక్కజొన్న, కంది, పెసర తదితర పంటల సాగు, కలుపు నివారణ యాజమాన్య పద్ధతులను క్షుణ్ణంగా వివరించారు. ఈ సీజన్‌లో స్వల్ప కాలిక రకాల సాగు వివరాలను రైతులకు తెలియజేశారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో వరి సాగుపై శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు చేశారు. వరి నారుమళ్ల నుంచి పొలాల వరకు సోకే చీడపీడల నివారణ, పలు అంశాలపై అవగాహన కల్పించారు. మండల విస్తరణాధికారులు విష్ణు, సరిత, రైతులు ఉన్నారు. తొర్రూరు మండలం మాటేడు రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు, వ్యవసాయ విస్తరణాధికారులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. ప్రతి మంగళవారం మాటేడు రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తొర్రూరు మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, విస్తరణాధికారులు ఎం.భరత్‌చంద్ర, ఆర్.రవితేజ, జి.ఆమణి, వలంటరీ పాపయ్య పాల్గొన్నారు. దంతాలపల్లి రైతు వేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. ఉద్యానవన శాఖ అధికారి రాకేశ్, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు సందీప్, శీరిష, దీక్షిత్‌కుమార్ పాల్గొన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ డేవిడ్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్

డోర్నకల్, జూలై 9: ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సిరోల్ మండలం మన్నెగూడెంలోని పీఏసీఎస్ వ్యవసాయ గోదాంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. తహసీల్దార్ కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దార్ వీరన్న, ఆర్ఐ పాషా, సర్వేయర్ వెంకన్న పాల్గొన్నారు.

'పీడీ యాక్టు నమోదు చేస్తాం'

నర్సింహులపేట, జూలై 9: రౌడీ షీటర్లపై మరోసారి కేసులు నమోదైతే పీడీయాక్టులు నమోదు చేస్తామని తొర్రూరు సీఐ సంజీవ్ హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీషీట్ నమోదైన వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రౌడీషీట్ కేసు ఉన్న తర్వాత మరోసారి ఏవైనా కేసులు నమోదయ్యాయా? అని తెలుసుకున్నారు. ఏస్ఐ సతీశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'సమాజ హితమే లయన్స్ క్లబ్ లక్ష్యం'

డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తొర్రూరు, జూలై 9: సమాజ హితమే లయన్స్ క్లబ్ లక్ష్యమని డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరానికి 37వ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి గంజి విజయ్‌పాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొర్రూరు లయన్స్ క్లబ్‌లో అత్యధిక మంది సభ్యులతో జిల్లాలోనే ద్వితీయ స్థానంలో ఉందని, సమాజంలోని పేదలకు సహాయ సహకార్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక మంది సభ్యులు, ఇద్దరు పీడీసీలను కలిగి ఉందని పేర్కొన్నారు. మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య నూతన అధ్యక్షుడిగా చిదిరాల నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా తమ్మి రమేశ్, కోశాధికారిగా బోనగిరి శంకర్, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్‌లో నూతనంగా చేరిన సభ్యులు చిదిరాల చంద్రయ్య, గంగిశెట్టి రమేశ్‌కుమార్, బోనగిరి వేణుమాధవ్, గుండా నాగరాజు, డాక్టర్ సునీల్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు.

పీడీజీలు ముచ్చ రాజిరెడ్డి, టి.లక్ష్మీనరసింహారావు, పి.శ్రీనివాసరావు, డాక్టర్ లవకుమార్‌రెడ్డి, స్పెషల్ ఇన్విటేషన్ సయ్యద్ హబీబ్, డీసీఎస్, రీజియన్ చైర్మన్ ఆర్.వెంకట్‌రెడ్డి, జోన్ చైర్మన్ రేగురి శ్రీదేవి, ప్రోగ్రాం చైర్మన్‌గా దామర సరేశ్, మాస్టర్ ఆఫ్ శర్మానిగా డాక్టర్ పి.కిరణ్‌కుమార్ వ్యవహరించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో, డాక్టర్లను శాలువా, మెమెంటోలతో సన్మానించి డాక్టర్లే కనిపించే దేవుళ్లు అని కొనియాడారు.

రెడ్యాను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ పద్మా రవినాయక్, బీఆర్ఎస్ నాయకులు

కార్యకర్తలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు, జూలై 9: ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలానికి చెందిన ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ గుగులోత్ పద్మా రవినాయక్ పదవీకాలం ముగియడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో మంగళవారం ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యాను మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్యాను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్యా వారితో మాట్లాడారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, కురవి ఆలయ మాజీ చైర్మన్ రాజునాయక్, బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ రవినాయక్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు గంగాధర్‌రెడ్డి, బోజ్యానాయక్, వెంకన్న, లాలు, అర్జున్, గణేశ్, యతిరాజ్, వీరభద్ర ఉన్నారు.

'గడ్డిబోడు మట్టి తవ్వకానికి అనుమతి ఇవ్వొద్దు'

కేసముద్రం, జూలై 9: మండలంలోని మహిమూద్‌పట్నం శివారులో ఉన్న సర్వే నంబర్ 815లోని గడ్డిబోడు నుంచి మట్టి తవ్వడానికి అనుమతి ఇవ్వొద్దని గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గడ్డిబోడుపై యాదవుల కులదైవమైన లింగమంతులస్వామి గుడి, మైసమ్మగుడి ఉన్నాయని, ఏటా పండుగలు, పూజలు చేస్తామని తెలిపారు. గడ్డిబోడుపై గొర్రెలు, మేకలు, పశువుల మేతకు వెళ్తాయని తెలిపారు. మట్టితవ్వడానికి అనుమతులు ఇవ్వడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. యాదవ సంఘం అధ్యక్షుడు శతకోటి నరేశ్, ఏశబోయిన ఎల్లయ్య, యాకయ్య, కొమురయ్య, రవీందర్, వెంకన్న, ఉమేశ్, మురళి ఉన్నారు.

పత్తికి ప్రాణం పోసి వాన

కొమ్ములవంచలో కురుస్తున్న వర్షం

నర్సింహులపేట, జూలై 9: మండలంలో మంగళవారం కురిసిన వర్షం పత్తి పంటకు ప్రాణం పోసింది. వరినారు పోసిన రైతులు పొలం దున్నేందుకు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజులుగా వానలు జిల్లులు కురుస్తుండగా రైతులు ఇబ్బందులు పడుతుండగా, తీవ్ర ఎండలతో ప్రజలు ఉక్కపోతతో సతమతమయ్యారు. పత్తి మొక్కలు ఎండిపోతున్నాయి. ఈ సమయంలో వర్షం కురవగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఏబీవీపీ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్దు

తొర్రూరు, జూలై 9: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడిందన్నారు. హాస్టళ్ల దుస్థితి, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధ్యాయ, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్యలపై పోరాటం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో లక్షలాది మంది విద్యార్థులను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్, పెండ్యాల గణేశ్, ఏబీవీపీ నాయకులు మహేశ్, సాయి, రవి, శివ, మనోజ్, ఇమ్రాన్, హర్ష, అక్షయ, శివాని, శిరీష, అనూష, హారతి, సరిత పాల్గొన్నారు.

పత్తిలో బొట్టు పెట్టే విధానంపై అవగాహన

నర్సింహులపేట, జూలై 9: పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం కాండానికి బొట్టు పెట్టే విధానంపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించినట్లు ఏఈవో రామకృష్ణ తెలిపారు. మండలంలోని పడమటిగూడెంలో పత్తి పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మోనోక్రోటోఫాస్ 36శాతం తీసుకొని, నీటితో 1.4 నిష్పత్తిలో లేదా ఇమిడాక్లో ప్రిడ్, నీరు 1.20 నిష్పత్తిలో కలిపి ఆ ద్రావణంతో పంట విత్తిన 20, 40, 60 రోజుల్లో పత్తి మొక్క కాండానికి మధ్యలో బ్రష్‌తో పూయాలన్నారు. రైతులు రాములు, యాకన్న, మధు, వెంకన్న, శివలింగం, ఏఈఓ కరిష్మా ఉన్నారు.

మంత్రి సీతక్క బర్త్ డే వేడుకలు

గంగారంలో మంత్రి సీతక్క బర్త్ డే కేక్ కట్ చేస్తున్న నాయకులు

గంగారం/కొత్తగూడ, జూలై 9: రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బర్త్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గంగారం ప్రధాన కూడలి సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ సరోజన, మాజీ జడ్పీటీసీ రమ కేక్ కట్ చేసి, స్వీట్స్, అరటిపండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ముడిగ విజయ్, పార్టీ సీనియర్ నాయకులు ముడిగ సోతయ్య, జెజ్జురి సాంబయ్య, చింత రవి, కార్యకర్తలు యాదగిరి, జెజ్జురి రాము, ఆంజనేయులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క బర్త్ డే సందర్భంగా కొత్తగూడలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. మండల కేంద్రంలో మొక్కలు నాటారు. రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి, లావణ్య, వెంకన్న, బానోత్ రూప్‌సింగ్, పుష్పలత, శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, ఎస్‌కే సల్మాన్‌పాషా, మల్లెల రణదీర్, సాలూకి సురేష్, ఈర రాజేశ్వర్‌రావు, రాజం సారంగం, సాంబయ్య బొల్లు రమేశ్, వేణు, భిక్షపతి పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలి'

కాంపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

కురవి(సీరోలు), జూలై 9: వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులను అరికట్టడంపై దృష్టిసారించాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి అన్నారు. మంగళవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సబ్ సెంటర్‌లోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్ పరిధిలో గర్భవతులను కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాని, మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కానీ కాన్పు చేయించాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

'భోజన' బిల్లులు విడుదల చేయాలి

కురవి, జూలై 9: పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నం భోజన బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం నిధులను విడుదల చేయకపోవడంతో సరైన భోజనం అందడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుందని గెలిపిస్తే విద్యార్థులకు మొండిచేయి చూపిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుందన్నారు. నాయకులు మహేశ్, వర్షిత్, అనిల్, ఉజ్జు, అఖిల్ పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడి రిమాండ్

కొత్తగూడ, జూలై 9: ఈనెల 5న ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఓ బాలికపై పొడిశెట్టి సాయి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహిళలు, బాలికలపై లైంగికదాడికి పాల్పడితే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

హోంగార్డును విధుల్లోకి తీసుకోవాలి

గూడూరు, జూలై 9: మండల కేంద్రంలో ఏకలవ్య స్కూల్ కోసం భూమి నష్టపోతున్న హోంగార్డును విధుల నుంచి తొలగించడం సమంజసం కాదని ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల కోసం భూమిని కోల్పోతున్న హోంగార్డు భూక్య శంకర్‌ను అధికారులు సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వా సునాయక్, ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రా మన్ననాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందూలాల్, రాంధాస్, శ్రీను, పద్మ, కమల పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

కేసముద్రం, జూలై 9: ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని డీఈవో రామారావు అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. హెచ్‌కోట కనకయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, నరేష్‌కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, వీరస్వామి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

10క్వింటాళ్